నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు | నంద్యాల

గురువారం | 11 జులై 2024 | పేజీలు 8





## రాష్ట్రంలో రూ.75వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న బీపీసీఎల్

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



బీపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి టి.జి. భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ సిద్ధమైనట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బీపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ కుమార్, సంస్థ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి చెప్పారు. మిగతా 2లో

### ఏపీలో రూ. 4 వేల కోట్ల పెట్టుబడులకు

# విన్‌ఫాస్ట్ ఆసక్తి

- రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ .భరత్ వెల్లడి

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** ప్రపంచంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో పేరున్న విన్ ఫాస్ట్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విన్ ఫాస్ట్ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ, సంస్థ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి టి.జి తెలిపారు. వియత్నాంలో ఎంతో పేరుగాంచిన ఈ సంస్థ ఏపీలో రూ. 4వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు మంత్రి చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో కానీ క్రిష్ణపట్నంలో కానీ ఎలక్ట్రానికి వెహికల్, బ్యాటరీ తయారీ ప్లాంట్‌ను పెట్టే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని విధాలా అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు మిగతా 2లో



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విన్‌ఫాస్ట్ సంస్థ సీఈవో, సంస్థ ప్రతినిధులతో మంత్రి సమావేశమైన దృశ్యం

- 20 రోజులుగా మేఘాలు చాటేసిన వరుణుడు
- ముందస్తు వానలకు వేసిన పంటలు వాడుపట్టేస్తున్నాయి
- ఆందోళనలో జిల్లా పశ్చిమ రైతులు
- తుంగభద్రమ్మ కోసం దిగువ రైతులు ఎదురుచూపు
- జలాశయంలో పావువంతకు చేరుకున్న జలాలు



### కరవు సీమ పై కమ్ముకున్న

# కారు మబ్బులు



2లో

# అత్యాచారానికి బలైన చిన్నారివాసంతి



ఎత్తిపోతల కాలువలో గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు

- ముచ్చుమర్రిలో దారుణం
- వాసంతిని రేప్ చేసి చంపేశారు
- మృతదేహం కోసం పోలీసుల గాలింపు
- పోలీసుల అదుపులో ముగ్గురు మైనర్లు
- తామే నేరం చేసినట్లు పోలీసులకు చెప్పినట్లు సమాచారం
- మూడు రోజుల్లో కేసును ఛేదించిన పోలీసులు

**నందికోట్కూరు, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా నందికోట్కూరు మండల పరిధిలోని కొత్త ముచ్చుమర్రి మజారా గ్రామమైన ఎల్లాలకు చెందిన వాసంతి అనే బాలిక ఆచూకీ నాలుగు రోజులైనా లభ్యం కాలేదు. మచ్చుల మర్రి గ్రామంలో మూడు రోజులుగా కనిపించకుండా పోఇన చిన్నారి వాసంతి మిస్టరీని పోలీసులు ఛేదించారు. అనుమానితులైన ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకున్నపోలీసులు తమదైన శైలిలో మిగతా 2లో

### ప్రాణాలు తీసిన నకిలీ వైద్యుడి పై

# విచారణ



6లో

## లక్ష్యం మేరకు సీసీఆర్సీ కార్డులను అందజేయాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలో కేటాయించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులను వేగవంతంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన, మైక్రో ఇరిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఏపీఎంఐపీ కార్యకలాపాలు,అమలు చేస్తున్న పథకాల గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ద్వారా సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డులు జిల్లాకు 22,234లక్ష్యం కాగా ఇప్పటి వరకు వంద కార్డులు అందజేశారని,సీజన్ తర్వాత ఇచ్చి లాభమేంటి మిగతా 2లో

# కొలిక్కి రాని పంపకాల లొల్లి

- రేషన్ డీలర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవహారంలో తెగని పంచాయతీ
- బాహటంగానే ఒకరి పై ఒకరు విమర్శలు చేసుకున్న తెలుగుతమ్ముళ్ళు
- మండలంలో ఉత్కంఠతను రేపుతున్న తెలుగుతమ్ముళ్ళ పంచాయతీ
- ఎమ్మెల్యే పెద్దాయన రంగంలోకి దిగాల్సిందేనా..!

వార్త 2లో

సూర్య

గురువారం | 11 జులై 2024

## రాష్ట్రంలో రూ. 75వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న బీపీసీఎల్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో ప్రధానంగా ఏపీలో ఆయిల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటుచేసే విషయంపై చర్చించి నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ సిద్ధంగా ఉందన్నారు. మొదటగా రూ.50 వేల నుండి 75 వేల కోట్లు పెట్టుబడులు పెడతారని.. ఆ తర్వాత రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ కంపెనీ ఆసక్తి చూపుతున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇందుకోసం మూడు ప్రాంతాలను పరిశీలిస్తారన్నారు. 90 రోజుల తర్వాత మళ్లీ సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధులు సమావేశమవుతారన్నారు. అప్పుడు ఆయిల్ రిఫైనరీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటుచేసేది నిర్ణయం తీసుకుంటామన్నారు. సీఎం చంద్రబాబు, బీపీసీఎల్ ప్రతి నిధుల సమావేశం ఎంతో ఉత్సాహంగా సాగిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు క్యూ కడుతున్నట్లు మంత్రి టి.జిభరత్ పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్య మంత్రి చంద్రబాబు కంపెనీ ప్రతినిధులకు విందు ఇచ్చారన్నారు.

## ఏపీలో రూ. 4 వేల కోట్ల పెట్టుబడులకు విన్ ఫాస్ట్ ఆసక్తి

(మొదటి పేజీ తరువాయి)

కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చంద్రబాబు చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. 30 రోజుల తర్వాత రాయితీలపై చర్చించి అంతా ఒకే అయితే కంపెనీ ఎక్కడ ఏర్పాటుచేసే విషయం తెలుస్తుందన్నారు. చంద్రబాబునాయుడు సీఎం అవ్వడంతో పారిశ్రామికవేత్తలు ఏపీకి తరలివస్తున్నారన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కంపెనీ ప్రతినిధులకు విందు ఇచ్చారని మంత్రి తెలిపారు.

# కొలిక్కిరాని పంపకాల లొల్లి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో అధికారంలో ఉన్న వైకాపా శ్రేణులు ఇప్పటి వరకు కొనసాగించుకుంటూ వస్తున్న పలు వ్యవహారాలపై తెలుగుతమ్ముళ్లు జోక్యం చేసుకోవడం జరుగుతుంది. అయితే బుధవారం మండల పరిధిలోని గుడిపాడు, పోతుదొడ్డి, మాన్‌దొడ్డి, పిఆర్.పల్లి, జక్కసానికుంట్ల, నల్లమేకలపల్లె, డి.రంగాపురం, రాచవాండ్లపల్లె, మామిళ్ళపల్లె, రాంపురం గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో ప్యాపిలి మండల కేంద్రంలోని టిడిపి కార్యాల యంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల ఆదేశాలనుసారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కోట్ల, కేఈ, ధర్మారం సుబ్బారెడ్డి వర్గాలకు చెందిన తెలుగుతమ్ముళ్ళు ఆయా గ్రామాలలోని రేషన్ డీలర్, ఫీల్డ్ అసిస్టెంట్, మధ్యాహ్న భోజనం పథకం వంటివి మాకు కావాలంటే మాకు కావాలి అంటూ ఒకరినొకరు బాహాటంగానే విమర్శలు చేసుకోవడం జరిగింది. కోట్ల గెలుపు కోసం మేమంటే మేము ఎంతో కష్టపడ్డామని, మాకు కూడా కావాలి అంటూ వారిలో వారే విమర్శలు తారాస్థాయికి చేరాయి. గత నెలలో కూడా ఒకసారి ఇదే విషయంపై నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకున్నప్పటికీ పంచాయితీ తెగలేదు. మరల బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో కూడా రేషన్‌డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, మధ్యాహ్న పథకం విషయంలో ఏ మేరకు ఓ కొలిక్కిరాకపోవడం గమనార్హం.

**ఎమ్మెల్యే పెద్దాయన రంగంలోకి దిగాల్సిందేనా :** ప్యాపిలి మండలంలోని తెలుగుతమ్ముళ్ళు రెండు పర్యాయాలు సమావేశం నిర్వహించుకున్నా వారి సమస్యకు పరిష్కారానికి దారి కనిపించడంలేదు. కోట్ల, కేఈ, ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అంటూ ప్యాపిలి మండల తెలుగుతమ్ముళ్లు ఏకంగా మూడు వర్గాలుగా ఏర్పడ్డారు. దీంతో వారిలో వారికే ఏమాత్రం సఖ్యత కుదరకపోవడంతో ఇక డోన్ ఎమ్మెల్యే పెద్దాయన కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి రంగంలోకి దిగాల్సిందే అంటూ రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవు అనే సామెత అందరికీ తెలిసిందే. అయితే ప్యాపిలిలో మాత్రం తెలుగుతమ్ముళ్ళు మూడు వర్గాలు ఏర్పడటంతో ఏకంగా మూడు కత్తులు ఒకే ఒరలో ఎలా ఇమడగలవో, అందుకు ఎమ్మెల్యే పెద్దాయన ఎలాంటి వ్యూహాలు రచిస్తారో, వారిని ఏవిధంగా బుజ్జగిస్తారో, వారి సమస్యను ఏరకంగా పరిష్కరిస్తారో అని మండల ప్రజలలో సైతం ఆసక్తి నెలకొంది.

## లక్ష్యం మేరకు సీసీఆర్సీ కార్డులను అందజేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అని అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ నుంచి కూడా ఆదేశాలు వచ్చాయని, జేసీతో మాట్లాడి త్వరితగతిన వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేరుసెనగ విత్తనాలకు డిమాండ్ ఉన్నందున అవసరమైన పరిమాణంలో విత్తనాల సరఫరా కోసం వ్యవసాయ శాఖ కమిషనర్‌కు డీవో లెటర్ పెట్టాలని డీఏవోను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ ద్వారా కేవలం 308 పరీక్షలకే చేశారని, వాటి సంఖ్య చాలా పెరగాలన్నారు. పీఎం కిసాన్‌కు సంబంధించి సోమవారం ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, కారణమేంటి అని కలెక్టర్ ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వంచే అమలు చేస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన మూడు మండలాల్లో గుర్తించిన సూచికలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏపీఎంఐపీకి సంబంధించి ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉల్లి పంట స్టోరేజీకి సంబంధించి ఉడెన్ బేస్డ్ స్ట్రక్చర్స్‌ను డ్వామాలో మెటీరియల్ కంపోనెంట్ కింద నిర్మించే వెసులుబాటు ఉంటుందా అని ఉన్నతాధికారులకు లేఖ రాయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ అనుమానాస్పద మృతి

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :**

డిప్యూటీ తహసిల్దార్‌గా, నంద్యాల సివిల్ సప్లై ఆఫీస్ లో, పనిచేయుచున్న మంగలి మీనా కుమార్, నిన్నటి దినము మంగళవారం అపస్మారక స్థితిలో వుండగా అతనిని కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళగా, డ్యూటీ డాక్టర్ గారు పరీక్షించి అప్పటికే మరనిచినాడు అని తెలిపినాడు. అతని సరి అయిన మరణ కారణము కనుగొనుటకు, అతని తల్లి జ్యోతి ఇచ్చిన పిర్యాదు మేరకు సోమవారం అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట సురేష్ తెలిపారు.

# అత్యాచారానికి బలైన చిన్నారి వాసంతి

(మొదటి పేజీ తరువాయి)



బాలిక తండ్రిని ఓదారుస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య



విచారణ చేపట్టారు. వాసంతిని రేప్ చేసి చంపినట్లు ఒప్పుకున్నారు. మృతదేహాన్ని ముచ్చుమర్రి ఎత్తిపోతల కాలువలో పడవేశామని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. దీనితో బుధవారం ఉదయం నుంచి పోలీసులు కాలువలో గాలింపు చర్యలు విస్తృతంగా చేపట్టారు. కొత్త ముచ్చుమర్రి గ్రామం ఎల్లాలకు చెందిన బోయ మద్దిలేటి సుజాతమ్మలకు ముగ్గురు సంతానం. వాసంతి(8) రెండవ కుమార్తె 5వ తరగతి చదువుకుంటుంది. చదువులో మంచి దిట్ట. ఆదివారం సెలవు దినం కావడంతో స్నేహితులతో కలిసి పాత ముచ్చుమర్రిలోని పార్కులో ఆడుకోవడానికి వెళ్ళింది.



గాలింపు చర్యలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

మధ్యాహ్న వరకు ఆటలు ఆడుకుని ఇంటికి వస్తున్న సమయంలోనే కనిపించకుండా పోయింది. సాయమత్రం వరకు ఇంటికి కూతురు రాకపోవడంతో చుట్టుప్రక్కల వారిని విచారించారు. అనంతరం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నారి వాసంతి మిస్సింగ్ ఘటనపై సోమవారం నందికోట్కూరు పట్టణంలో జరిగిన అభినందన సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి సీరియస్‌గా స్పందించారు. పోలీసు యంత్రాంగం తీవ్రంగా కృషి చేసి మూడు రోజుల్లో కేసు ఛేధించారు. వాసంతి మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**ఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే జయసూర్య :** ఘటనా స్థలానికి నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేరుకున్నారు. చిన్నారి వాసంతి కుటుంబ సభ్యులు పరామర్శించారు. వాసంతి తండ్రి మద్దిలేటిని ఓదార్చారు. ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులకు అడిగి తెలుసుకున్నారు. ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి :** వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ళలో పాలనలో రాష్ట్రం సర్వనాశనం చేశారని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పగిడ్యాల మండల ముచ్చుమర్రి గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిన్నారి వాసంతి ఘటన పట్ల ఎంపీ డా. శబరి స్పందించారు. బుధవారం ఘటన స్థలం వద్దకు చేరుకున్న ఆమె బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. వాసంతి తల్లిదండ్రులను ఓదార్చారు. అనంతరం ఎంపీ డా.శబరి మాట్లాడుతూ వాసంతి ఘటన చాలా బాధాకరమని ఆవేదన చెందారు. ఘటనకు కారకులైన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తేలేదన్నారు. నిందితుల వైపు ఏ రాజకీయ నాయకులూ వచ్చిన సిఫారస్ చేసిన ఎట్టి పరిస్థితుల్లో కూడా విడిచిపెట్టబోమన్నారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులు బాగా ఎంజాయ్ చేశారని ఐదు ఏళ్లుగా అభివైద్ధి మరచి తాగడం, తినడం, పడుకోవడం మాత్రమే చేశారు. రాష్ట్రంలో గంజాయి, మత్తు, మద్యపానంను ప్రోత్సహించడం తప్ప చేసిందేమి లేదన్నారు. యువత విచ్చలవిడిగా రెచ్చిపోయారు. రాష్ట్రాన్ని సర్వవనాశనం చేశారు. ప్రస్తుం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తప్పు చేస్తే తాట తీస్తామన్నారు.

# కరువుసీమపై కమ్ముకున్న కారు మబ్బులు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** జిల్లా పశ్చిమ రైతాంగం ఆందోళన చెందుతుంది.. గతేడాది కరువు మరువక ముందే మరోమారు కారుమబ్బులు కమ్ముకుని ముందస్తు వానలకు వేసిన పంటలు వాడుపట్టేలా వరుణుడు మేఘాలు చాటేసుకుని తిరుగుతున్నాడు.. 20 రోజులుగా చినుకు జాడ తెలిక అన్నదాత అయోమయంగా పెట్టుబడులు పెట్టి నష్టాలు చూడాల్సి వస్తుదంనే భయంతో బిక్కుబిక్కు మంటున్నారు.. తుంగబద్ర దిగువ కాలువ కింద నారు పెంచే పరిస్థితి కూడా కనిపిచడం లేదు.. తుంగభద్ర జలాశయానికి వరదనీరు చేరిక ఈఏడాది తక్కువగానే కనిపిస్తుంది.. ఎగువన కురుస్తున్న వర్షాలకు డెడ్‌స్టోరేజ్ చేరుకున్న డ్యాం లో పరిస్థితి కాస్తా పరిస్థితి 25. 175 టిఎంసిల నీటి నిల్వతో మెరుగుగా కనబడున్నప్పటికి జలాశయం సామర్థ్యం 105.788 టిఎంసిలు చేరే వరకు సాగునీరు అందించడం జరుగుతుందాన్నది బోర్డు సమావేశం జరిగితే గాని తెలియదు. ఇదిలా ఉండగా నైరుతి ఆగమణంతో ముందస్తు వానలకు విత్తు వేసిన రైతులు నష్టాలు పాలు అవ్వడం కనిపిస్తుంది.. మరో వారం రోజులు ఇలానే వరుణ కరుణ లేక పోతే ఖరీఫ్ రైతుకు 2023 – 24 ఏడాదిలానే కరువు ఎర్పడే పరిస్థితులు ఉన్నాయి.. పత్తిపంట, కొర్ర, మొక్కజొన్న, కంది, మిరుప, సజ్జ పంటలతో పాటు వరి నారు కూడా చేతికి అందకుండా పోతుంది.. ఆదోని డివిజన్‌లో దాదాపు ఖరీఫ్ సాగులో ముందస్తు వానలకు 75 వేల హెక్టార్లు పంటసాగు అయినట్టు అధికారాక లెక్కలు తెలుపుతున్నాయి.. రోజుల తరబడి అన్నదాత ఆకాశం వైపు తలెత్తి చూస్తూనే ఉన్నా కారు మబ్బులు మాత్రం కనికరించడంలేదు.. ఊరిస్తున్న మేఘాలు ప్రతి నిత్యం ఊసురుమనిపిస్తున్నాయి.. ఈ ఏడాది ఇలానే కరువు నెలపై వరుణ కరుణ చూపకపోతే వలసల పర్వం అధికంగా ఉండే ఆదోని డివిజన్ మరో ఏడాదిగా అదే బాటలు పట్టాల్సిందే.. ఇప్పటికే వలస పోయిన కుటుంబాలు ఊర్లకు చేరుకోలేదు అంటే ఇక్కడ ఎంతటి కరువు చాయలు అలుముకున్నాయో అర్థం అవుతుంది.. తుంగభద్ర నదీ తీరంలో ఉన్న ఎత్తిపోతలు పథకాలు కూడా సాగునీరు అందించే పరిస్తితి కనిపించడంలేదు..

**పులికనుమ వరి నారకు సహకారం అందించేనా.. :** తుంగభద్ర దిగువ కాలువ రైతాంగాన్ని ఆదుకునే జలప్రసాదిని పులికనుమతో రైతులు కనీసం వరినారు పెంచేందుకు అధికారులు వెసులుబాటు కల్పిస్తారా అని రైతులు ప్రదేయ పడుతున్నారు. రాజన్న ముఖ్యమంత్రిగా జిల్లా పశ్చిమ రైతులకు సాగునీటి కష్టాలు తీర్చేందుకు నిర్మించిన పులికనుమతో ఈ ఏడాది ఉపయోగం చెందుతారన్నది కూడా పాలకులు, అధికారులు తీసుకునే చర్యలపై ఆదారపడి ఉంటుంది.

# దూదేకుల కులస్తులకు అండగా నిలుస్తాం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** దూదేకుల కులస్తులకు ప్రభుత్వం తరపున వారి అభివృద్ధికి కృషి చేసి, అండగా నిలుస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ బాబాన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే కోట్ల స్వగృహంలో ఆయనను దూదేకుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కోట్లను కలిసిన వారిలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరిపర్ల, జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్షావలి, ఆదాంసాహెబ్, యువ నాయకులు గబ్బర్ దస్తగిరి, మాజీ కోశాధికారి హుస్సేన్‌భాష, డోన్ దూదేకుల సంఘం నాయకులు రహిమాన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



డోన్ ఎమ్మెల్యే కోట్లను కలిసిన దూదేకుల సంఘం నాయకులు

సూర్య



# మా గ్రామ సమస్యలను పరిష్కరించండి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పందిపాడు గ్రామస్తులు పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. బుధవారం కల్లూరు పరిధిలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని కలిసి సన్మానించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆమెకు వివరించారు. గత పదేళ్ళ నుంచి గ్రామంలో సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మురికికాలువలు లేకపోవడంతో నీరు కాలనీలో నిల్వ నిలుస్తుందని వాపోయారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వాపోయారు. ఈ ప్రభుత్వ హయాంలోనైనా తమకు న్యాయం చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామంలో వెంటనే మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాము, నాగరాజు, గోకారి, అన్వర్, బాష, కాశమ్మ, నాగేంద్రుడు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



మాట్లాడుతున్న లీలావెంకటశేషాద్రి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి అన్నారు. బుధవారం నగరంలోని ఎస్టీబీసీ కళాశాలలో హెల్మెట్ వినియోగం, ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే మీ ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. ర్యాగింగ్ భూతానికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. తోటి విద్యార్థులను ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, కరస్పాండెంట్ సజ్జీవరాజు, ట్రాఫిక్ సీఐ గౌతమి, టుటౌన్ సీఐ ఇంతియాజ్‌బాష, ఎంపీఐలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# 15న నగర పాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ఈ నెల 15న నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ భార్గవతేజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేయర్ బి.వై.రామయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 11అజెండాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న చివరి సమావేశం జరిగింది,అనంతరం ఎన్నికల కోడ్ కారణంగా సమావేశం జరగలేదన్నారు.

# మ్యాన్‌హోల్స్‌ను మూసివేయండి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని 11వవార్డు ఎర్రబురుజు వద్ద తెరచి ఉన్న మ్యాన్‌హోల్స్‌ను మూసివేయాలని సీపీఎం నగర కార్యదర్శి ఎస్ఎండి.షరీఫ్ కోరారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ భార్గవతేజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాన్‌హోల్స్ తెరచి ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మ్యాన్‌హోల్స్‌ను మూసి వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంకల్ప్



పి.ఎం.ఎం.వి.వై పథకంలో భవన నిర్మాణ కార్మికులను నమోదు చేసే దృశ్యం

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమము బుధవారము మండల కేంద్రమైన దొర్నిపాడులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భవన నిర్మాణ కార్మికులను పి.ఎం.ఎం.వి.వై పథకంలో పేరు నమోదు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లుల పోషకాహారంపై దృష్టి సారించాలని గర్భవతులకు సూచించారు. గర్భాధారణ సమయంలో రెగ్యులర్ చెకప్‌ల యొక్క ప్రాముఖ్యతను మరియు గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషక అంశాలను వివరించారు. మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమంలో జననీ సురక్ష యోజన , పి.ఎం.ఎం.వి.వై, జననీ శిశు సురక్ష ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ మరియు ఆయుష్మాన్ భారత్ వంటి వివిధ ఆరోగ్య పథకాల గురించి చర్చించి గర్భిణీ స్త్రీలు ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ఎలా నమోదు చేసుకోవాలని వివిధంగా ప్రయోజనం పొందవచ్చో వివరించారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు మరియు వృద్ధాప్యం, వితంతువులు మరియు శారీరక వికలాంగులకు ఫించన్‌లతో సహ మహిళల సాధికారత కోసం ఉద్దేశించిన అనేక ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ, కార్యకర్త వెంకట సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక శాఖ మంత్రి అవినీతిపై విచారణ జరిపించాలి




మాట్లాడుతున్న మహేంద్రబాబు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన క్లస్టర్‌యూనివర్సిటీలో జరిగిన అవినీతిలో మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వాటా ఎంతో రాష్ట్ర ప్రభుత్వం తేల్చాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని గోకరిభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉంటూ యూనివర్సిటీ సొమ్ము రూ.60కోట్లకుపైగా ఫోర్జరీ సంతకాలతో మాయం చేసినట్లు క్లస్టర్‌యూనివర్సిటీ అధికారులే చెబుతున్నప్పుడు బుగ్గన ఎందుకు బాధ్యులు కారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దీనిపై పూర్తి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు ముస్తాఫా, అశోక్, నవీన్, మల్లి, రాజేష్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్లపై

# వేధింపులు అరికట్టాలి

### – అంగన్‌వాడీల నిరసన

**మహానంది, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడి వర్కర్లపై రాజకీయ వేధింపులు అరికట్టాలని తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని అంగన్‌వాడి టీచర్లు పేర్కొన్నారు. బుధవారం మహానంది తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని, 44 కార్మిక చట్టాన్ని అమలు చేయాలని 4 లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని తమ అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర వేతనం చట్టం చేయాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు. అనంతరం మండల తహశీల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులులకు వినతిపత్రాన్ని అందజేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలన్నారు.

# జనసేన పార్టీలోకి చేరిన రిటైర్డ్ ఉద్యోగులు



పార్టీలోకి చేరిన వారితో వెంకప్ప

**దేవనకొండ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జీ తెర్నేకల్ వెంకప్ప ఆధ్వర్యంలో బుధవారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప,రిటైర్డ్ మిలటరీ ఉద్యోగి రామాంజనేయులుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 100 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం జరిగింది.స్థానిక మూగితత ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశం నందు వెంకప్ప వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ వారికి పూర్తి సహకారాన్ని అందించాలని ఇందులో భాగంగానే నేడు మా వంతుగా పార్టీలోకి చేరడం జరిగిందన్నారు.ఇక నుండి పార్టీ కోసం రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారు.

## డోన్, పాణ్యం శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

# దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు





**పాణ్యం, మేజర్‌న్యూస్:** సీనియర్ రాజకీయ నాయకులు మాజీ కేంద్రమంత్రివర్యులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారిని దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ బాబాన్ గారి ఆధ్వర్యంలో డోన్ లో ఆయన స్వగృహంలో కలిసి దుశ్శాలువతో సత్కరించి పులబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పాణ్యం శాసన సభ్యురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారిని, గౌర వెంకట రెడ్డి గారి దంపతులను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దూదేకుల సమస్యల గురించి వారి దృష్టికి తెగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరి వల్ల ,జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షెక్షావలి, ఆదాం సాహెబ్, యువ నాయకులు గబ్బర్ దస్తగిరి ,మాజీ కోశాధికారి హుస్సేన్ భాష,డోన్ నాయకులు రహిమాన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తే కన్నెర్ర చేస్తాం




**కోడుమూరు, మేజర్‌న్యూస్:** కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తే కార్మికులమంతా ఐకమత్యంతో కన్నెర్ర చేస్తామని సిఐటియు మండల కార్యదర్శి జి.పి వీరన్న అన్నారు. దేశవ్యాప్త డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం కోడుమూరులో సిఐటియు మండల కార్యదర్శి. జి.పి. వీరన్న ఆధ్వర్యంలో పాతబస్టాండు నుండి తహసిల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం త ధర్నా నిర్వహించారు ఈ సందరబంగా వీరన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ,ఆశ,ర మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ,వెలుగు వివో ఏ, 108,104,తదితర కార్మికులపై రకరకాల జీవోలు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను లను తీసుకొని వచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నది కార్మికులతో వెట్టిచాకిరి చేస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. జివో ప్రకారం ప్రతి కార్మికునికి 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలి అలాంటిది 10000.లేదా 11000.వేలు ఇచ్చి చేతులుదులుపు కుంటున్నది కార్మికులకు రావాల్సిన హక్కుల కొరకు ఆందోళన చేస్తే కార్మికులపై కేసులు బనాయిస్తున్నారని అన్నారు. చాలీచాలని జీతాలతో పెంచిన నిత్యవసర ధరల వల్ల కుటుంబాలను పోషించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఆదుకోవాలి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందరినీ రెగ్యులర్ చేయాలి ఈఎస్ఐ. పీఎఫ్.సౌకర్యం కల్పించాలి రాజకీయ వేధింపులు ఆపాలి సకాలంలో వేతనాలు చెల్లించాలని. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ గుర్రప్ప గారికి అందజారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సీనియర్ నాయకురాలు సువేద.శ్రీదేవి అంగన్వాడి నాయకురాలు సులమ్మ అరుణ. రజియా. వెలుగు ఐకెపి కార్మికులు. మారెప్ప. మధు.మద్దిలేటి. వెంకటేష్. గ్రామపంచాయతీ కార్మికులు మధుబాబు తదితర కార్మికులు పాల్గొన్నారు.

సూర్య



# ప్రాణాలు తీసిన నకిలీ వైద్యుడి పై డిప్యూటీ డీఎంహెచ్వో విచారణ

-నివేదిక తయారు చేసి డీఎంహెచ్వోకు పంపుతాము



విచారణ నిర్వహిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో బడేసావలి అనే నకిలీ వైద్యుడు వేసిన ఇనెక్షన్ వికటించి ఆదే గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు రాజేష్ మృతి చెందడం పై బుధవారం డిప్యూటీ డీఎంహెచ్వీ సత్యవతి, స్థానిక వైద్యులు కార్తీక్ విచారణ చేపట్టారు. గత మూడు రోజుల క్రితం వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన సంఘటన జరిగింది. నకిలీ వైద్యుడు చేసిన వైద్యం తెలుసుకున్న డిప్యూటీ డీఎంహెచ్వో సత్యవతి మృతి చెందిన బాలుని అమ్మమ్మ బోయ బస్సమ్మ ను విచారించి వాస వాలను తెలుసుకున్నారు. బాలుడు స్థానిక పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. గత 15 రోజుల క్రితం రాజేష్ కు జ్వరం వచ్చింది. దీంతో బాలుడి తల్లిదండ్రులు రాజేశ్వరి, నాగరాజు గ్రామంలో ఉన్న బడేసావలి అనే నకిలీ వైద్యుడిని ఆశ్రయించారు. ఆ వైద్యుడు ఇన్స్టక్షన్ చేశాడు. ఇన్జక్షన్ వేసిన మూడు రోజులకు ఇనెక్షన్ వేసిన చోట ఇన్ఫెక్షన్ అయిన గడ్డ ఏర్పడింది. ఆ తరువాత గడ్డ నుంచి చీము, రక్తం కారడం తీవ్రం కావడంతో బడేసావలి ని అడుగగా ఏమి కాదులే అని సర్ది చెప్పాడని, మరుసటి రోజు గడ్డ తీవ్రం కావడంతో మెరు వైద్యసేవల కోసం కర్నూలు ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించామన్నారు..అక్కడ ఆరు రోజల పాటు వైద్యం చేయించి నప్పటికి నయం కాలేదు. పరస్థితి విషమించింది.బాలుడు శరీరం నుంచి చీము, రక్తం రావడంతో పాటు కండ కూడా ఊడిపోవడం, శరీరంలోని ఇతర భాగాలు కూడా చెడిపోయి ఆదివారం చికిత్స పొం దుతూ కోలుకోలేక మృతి చెందాడని బోయ బస్సమ్మ బోరున విలపిస్తు విచారణలో తెలిపారు.వైద్యం చేసిన బడేసావలిని కూడా విచారించారు. తన దగ్గరకు ఇనెక్షన్ చేయమని వచ్చారని అందుకు తాను ఇన్జెక్షన్ చేశానని గాయం తీవ్రం కావడంతో చికిత్సకుగాను గ్రామ పెద్దలు పంచా యతీలో చెప్పిన విధంగా రూ. 2.50 లక్షలు ఇచ్చానని విచారణలో అధికా రులకు తెలిపాడు. బడేసావలి పీఎంపీ, ఆర్ఎంపీలకు చెందిన సర్టిఫికేట్లు విచారణలో చూపలేదని అధికారులు తెలిపారు. విచారణ జరిపి నివేదికను తయారు చేసి డీఎంహెచ్వోకు పంపుతామని ఆయన నిర్ణయం ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఇక బాలుడికి వైద్యం చేసిన ఆ నకిలీ వైద్యుడు పశువులకు కూడా వైద్యచేస్తాడని కొందరు అధికారులకు తెలిపారు. నకిలీ వైద న్యుడు పదోతరగతి లోపే చదివినట్లు గ్రామంలో ప్రచారం ఉంది.



మృతి చెందిన బాలుడి (ఫైల్‌ఫోటో)



ఇంజక్షన్ వికటించడంతో ఊడిన బాలుడి కాలి కండలు

# ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి



వినతీపత్రం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని భానుముక్కలలో వెలిసిన శ్రీ వెంకటేశ్వరస్వామి పెద్దాంజనే యస్వామి ఆలయాలకు చెందిన మాన్యం భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని భానుముక్కల రైతులు కోరారు. ఈమేరకు బుధవారంనాడు ఆలయ ఈ.వొ బ్రహ్మానంద రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి సర్వే నెం. 60లో 6.72ఎకరాలు ఆంజనేయస్వామికి సంబంధించిన సర్వే నెం. 91లో 5.88ఎకరాల భూమి ఉందని కొందరు వ్యక్తులు ఈ భూములను అన్యాక్రాంతం చేశారని అధికారులు వెంటనే స్పందించి ఆలయ భూములకు కొలతలు వేసి సరిహద్దులను గుర్తించాలని వారు కోరారు.

# వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి..సిఐటియు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** దేశవ్యా ప్తంగా ఉన్న కార్మికుల కనీస వేతనాలు పెంచి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరి ష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్మా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ లేబర్ కోర్సును రద్దే చేయాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదని, అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, 108, 104, వెలుగు, మెప్మా, ఆయుష్, నేషనల్ హెల్త్ మిషన్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఎస్ఎస్ఏ ఉద్యోగాల కు సమ్మెకాలపు వేతనాలను, పెరిగిన అరియర్స్‌ను తక్షణమే చెల్లించాలని, రెన్యూవల్స్‌ను షరతులు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జే.నాగేశ్వరరావు, ఆశావర్కర్ల యూనియన్ నాయకురాలు అలివేలమ్మ, లలితమ్మ, అనీత, గీత, విఓఏల సంఘం నాయకులు అయ్యస్వామి, వెంకట్‌రాముడు, రిజ్వాన, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణ, రామయ్య, హమాలీ సంఘం నాయకులు మారెన్న, కృష్ణ, మల్లి, చిన్నఏసు, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణ కు పటిష్ట చర్యలు తీసుకోండి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమార్ వైద్యాధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యాధుల నియంత్రణకు గట్టిచర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. వైద్యాధికారులు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితి అధికారులతో సమన్వయం చేసుకుంటూ కలుషిత నీటి సరఫరా, పారిశుద్ధ్య లోపం లేకుండా సీజనల్ వ్యాధులు అరికట్టాలని ఆమె సూచించారు. రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వస్తున్న తరుణంలో డ్యూటీల ప్రకారం డాక్టర్లు అందుబాటులో ఉండి సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. మూడు నియోజకవర్గాలలో గిరిజన ప్రాంతాలున్నాయని ఆ ప్రాంతాలలో ప్రతిఒక్కరికి వైద్యసేవలు అందేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెలివరీలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, ఆసుపత్రి సూపరింటెండెంట్ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# అహెూబిలేశుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే గంగుల



పీఠాధిపతి ఆశీర్వాదాలు పొందుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులుగంగుల నాని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదిరిన శ్రీ ప్రహ్లాద స్వామి అమృతవల్లి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మఠంలో జరుగుతున్న తిరు క్షేత్ర వేడుకల్లో ఆయన పాల్గొనిపీఠాధిపతి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైకాపా నాయకులు కూలూరు నర్సింహారెడ్డి,పాలసాగరం గోపాల్ రెడ్డి, కొంకల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులు పై కోర్టుకెళ్తాం

**మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**

**మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల పై ఆగ్రహం**



మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపడుతున్న ఏదైనా సరే అభివృద్ధి. సంక్షేమ పథకాల అమలు చేసే కార్యక్రమాల్లోఅధికారులు టిడిపి నాయకులు ఏహెూదా లేని వ్యక్తులచేత పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు వంటి పంపిణీచేయించడం సరియైన పద్ధతి కాదని ప్రజలచేత ఎన్నికోబడిన వైసిపి పార్టీలకు చెందిన జడ్పీటీసీ.ఎంపిటిసి. సర్పంచ్‌లను ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ఎందుకు పిలవడం లేదని మంత్రాలయం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అధికారులపై ఓకింత ఆగ్రహం వ్యక్తంచేశారు.బుధువారం పెద్దకడుబూరులో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి శ్రీవిద్య అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి అధికారులు.వైసిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.ముందుగా మండలంలోతాగునీటి సమస్య పై మండల ఆర్.డబ్ల్యూఎస్. అసిస్టెంట్ ఇంజనీర్ సాయికుమార్ మాట్లాడుతూ మండలంలో రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితం కావడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని.అందువల్ల నీరు నిల్వ చేసిన ట్యాంకుల్లోషాంపుల్ టెస్టింగ్ చేసి క్లోరినేషన్ చేసి నంతరం ఆనీటిని ప్రజలకు సరఫరా చేయాలని అయా గ్రామాల సర్పంచ్ లకు.ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే హనుమాపురం ఎంపిటిసి సభ్యురాలునరవ శశిరేఖ మాట్లాడుతూ హనుమాపురం గ్రామంలో తాగునీటి డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని అయిన అటు సర్పంచ్ గాని పంచాయతీ కార్యదర్శి కూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆమె సభ దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాకుండా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై దుర్వాసన వెదజల్లుతున్న కనీసం ఆగ్రామ కార్యదర్శి గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు. ఎంపిడిఓ కూడా ఆ గ్రామానికి వెళ్లిన దాఖలాలు కూడా కనిపించడం లేదు. అలాగే జాలవాడీ గ్రామంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని మురుగు కాలువలో దుర్వాసన వెదజల్లుతున్న పట్టించుకోవడం లేదన్నారు.దీనికి ఎంపిడిఓ జనార్ధన్ మాట్లాడుతూ అయాగ్రామాల సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి ద్వారా నివేదికను తెప్పించికొనిపరిష్కారం చేస్తామని అయన సభ్యులకుహామీ ఇచ్చారు.అధేవిధంగా ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ.సాయి కుమార్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం కింద అనేక గ్రామాలకి ఇంటింటికి మంచినీటి కొళాయిలు. స్వచ్ఛమైన నీరు అందించ గలిగామని అయన చెప్పారు. మండల విద్యాశాఖాధికారి రామ్మూర్తి మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వస్కూళ్లలో విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు.అందుకు సర్పంచ్ మాలరామాంజినేయులు మాట్లాడుతూ విధ్యశాఖ అధికారి. అయాపాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేటప్పుడు కనీసం ఆ గ్రామ సర్పంచ్.ఎంపిటిసి.జడ్పీటీసీకి కూడా సమాచారం ఇవ్వకుండా కేవలం.టిడిపికి చెందిన నాయకులు చేత పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. కనీసం ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని ఆయన అన్నారు.అంతలోనే మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి జోక్యం కలుగచేసుకొని తెలుగుదేశంపార్టీకి చెందిన వారు స్కూల్ కిట్లు పంపిణి చేయడానికి వాళ్లు ఎవరూ...? జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి ఎమైన టిడిపి వారి చేతుల మీదుగా పంపిణీ చేయమని ఎమైన జిఓలు ఇచ్చారా...అని ఎం.ఇ.ఓను ప్రశ్నించారు.ఎంఇఓ అలాంటిది ఎమి లేదన్నారు. ప్రోటోకాల్ ప్రతి అధికారి తప్పకుండా పాటించాలని. ప్రభుత్వాలు మారినంత మాత్రాన అధికారుప్రోటోకాల్ పాటించి కూడదా.ఏమైన రూల్ ఉందా..అలాగే పాతవంట నిర్వహకులను తోలగించలంటేతాహశీల్దారు.ఎంపిడిఓ.ఎంఇఓల దగ్గర సంతకాలు తీసుకుని పాతవారిని తోలగించి కొత్త వారిని నియమించి కోవాలని ఎమ్మెల్యే ఎంఇఓకు సూచించారు.ఏదైన పని చేసేటప్పుడు అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలే తప్పా ఇష్టం వచ్చినట్లు చేయకూడదని ఆయన ఎంఇఓను గట్టిగాను హెచ్చరించారు. మండల తాహశీల్దారు సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలో రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతుందని అక్కడక్కడా కొన్ని క్వింటాళ్ల బియ్యం బ్యాక్ లాగ్‌లొ ఉందని వాటిని కూడా సర్ధడం జరుగుతుందన్నారు.ఎంపిపి శ్రీవిద్య మాట్లాడుతూ అధికారులు కూడా మండల అభివృద్ధి కి సహకరించాలని అమె అధికారులను కోరారు.ఈ సమావేశంలో మండల తాహశీల్దారుగా సురేష్‌బాబు.ఎంపిడిఓ జనార్ధన్, జడ్పీటీసీ సభ్యురాలు జాము రాజేశ్వరి,మండల ఉపాధ్యక్షురాలు ముత్తమ్మ,కోఆప్ షన్ సభ్యుడు షేర్ ఖాన్ పటేల్, ఎఓ వరప్రసాద్,పిఆర్ ఎఇ మల్లయ్య. ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ, సాయి కుమార్,ఇరిగేషన్ ఏఈ రంగస్వామి,ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్ లు ఇతరశాఖా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మార్కెట్ యార్డ్ లో కంది బేడలు ,బియ్యం విక్రయం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో నేటి నుండి ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి బియ్యం, కంది బేడలను విక్రయిస్తున్నట్లు ఆళ్లగడ్డ ఎమ్మార్వో నజీర్ అహ్మద్ బుధవారం తెలిపారు. పెరిగిన ధరలను నియంత్రిం చేందుకు బియ్యం ,కందిపప్పులను ప్రజలకు అందజేయడం జరుగుతుందని ప్రతి కుటుంబానికి ఐదు కేజీల బియ్యం, ఒక కేజీ దాల్ ఇవ్వడం జరుగుతుందని ఎమ్మార్వో తెలిపారు .కేజీ బియ్యం 48 రూపాయలు కంది బేడలు 160 రూపాయలుగా ప్రజలు అందించడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో నజీర్ అహ్మద్ తెలిపారు. బియ్యం కొరకు వచ్చేవాళ్లు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాల ని ఆయన సూచించారు. సి ఎస్ డి టి సోమశేఖర్ రెడ్డి , ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధికి అందరు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఈవోఆర్డీ నాగేష్

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :**గ్రామ పంచాయతీ అభివృద్ధికి అందరు సహకరించాలని ఈవోఆర్డీ నాగేష్,మేజర్‌పంచాయతీ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ కోరారు. బుధవారం గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయం నందు 8నెలలకు సంబంధించిన కమేలా, బండిమెట్ట, వారంపు సంత మార్కెట్‌లకు వేలం పాటను పంచాయతీ కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమేళాను ఎన్వీ శేషాద్రినాయుడు రూ.56 వేలు, బండిమెట్టను బడేసాబ్ రూ.46వేలు, వారంపు సంతమార్కెట్ను బండిమెట్ట బడేసాబ్ రూ.33వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఈవోఆర్డీ మాట్లాడుతూ పంచాయతీకి ఆదాయం వస్తే గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు వీలు కుదురుతుందని అందుకు గాను ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీ ఆదాయం పెరిగేవిధంగా చూడాలని కోరారు. స్థలాల్లో అనుమతి లేకుండా దుకాణాలను ఏర్పాటు చేసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అనిల్, మలాంగ్, సుబాన్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



పదవీ విరమణ చెందిన దస్తగిరి ని సన్మానిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఆళ్ళగడ్డ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్,స్థానిక సబ్ పోస్ట్‌మాస్టర్ మనోజ్ కుమార్‌లు తెలియజేసారు. మండలంలోని ముద్దూరు గ్రామంలో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దస్తగిరి బుధవారం పదవి విరమణ చెందారు.ఈ సందర్భంగా చాగలమర్రి పట్టణ లోని తపాలా కార్యాలయంలో సన్మాన సభ ఏర్పాటు చేసి పదవి విరమణ చెందిన దస్తగిరి దంపతులను ఘనంగా సన్మానించారు.అనంతరం పలువురు ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మండలంలోని వివిధగ్రామాల పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 15న జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 15వతేదీన జిల్లా స్థాయి సీనియర్స్ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో క్రీడా నైపుణ్యాలను కనబరచిన క్రీడాకారులు ఆగస్టు నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కావున ఆసక్తి గల క్రీడాకారులు నాలుగు పాస్‌ఫోటోలు, ఆధార్‌కార్డు జిరాక్స్, రూ. 10లు ప్రవేశ రుసుంతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7032088008 నెంబరు సంప్రదించాలన్నారు.

## గడ్డి విత్తనాలు పశువైద్యశాలలో అందుబాటులో కలవు

**పశువైద్యాధికారిణి డాక్టర్ శాంతాలత**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** పశువులకు పశుగ్రాసం కొరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద గడ్డి విత్తనాలను అందజేసేందుకు ఆయా పశువైద్యశాలలో అందుబాటులో ఉంచినట్లు పశువైద్యాధి కారిణి డాక్టర్ శాంతాలత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ జొన్నలు(సిఎస్‌హెచ్-24ఎంఎఫ్) 5కేజీల కిట్టు రూ.115లు, మొక్కజొన్న(ఆఫ్రికన్ టాల్ మ్యాజిక్) 5కేజీల కిట్టు రూ.85లు ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు, పశువుల యజమానులు తమ పేర్లను నమోదు చేసుకొని గడ్డి విత్తనాలను తీసుకోవాలని ఆమె కోరారు.

## ఈనెల 16వ తేదీన ఈరన్నగట్టు చెరువు వేలంపాట

**కర్నూలు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఓబులేష్‌గౌడ్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా అటవీశాఖాధికారి ఉత్తర్వుల మేరకు ఈనెల 16వ తేదిన వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఈరన్నగట్టు చెరువులో చేపలను పెంచుకొని, వాటిని విక్రయించుకునేందుకు 2024-2025 సంబంధించిన బహిరంగ వేలం పాటను కర్నూలు రేంజ్ కార్యాలయం నందు ఉదయం 11:00 గంటలకు నిర్వహిస్తున్నట్లు కర్నూలు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఓబులేష్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున వేలంపాటలో పాల్గొనే వారు పైన తెలిపిన తేదీ, ప్రాంతానికి సమయానికి రావాలన్నారు. వేలం పాటలో పాల్గొనే వేతందారులందరూ వేలానికి ముందు రూ.1,000లు చెల్లించాలని, వేలం ముగిసిన వెంటనే పాటను దక్కించుకున్న వారు వేలం మొత్తం డబ్బులను చెల్లించాలని, వేలం పాడిన డబ్బు పైన ఇన్‌కంట్యాక్స్ వంటివి ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి చెల్లించాలని ఆయన సూచించారు.

# వైభవంగా 46వ పీఠాధిపతి తిరు నక్షత్ర వేడుకలు

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్:**శ్రీఅహోబిలమఠం46వపీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ వారి 69వ తిరునక్షత్ర మహోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా అహోబిలంలో జరిగాయి.ఈసందర్భంగా 108 వైష్ణవ దివ్య క్షేత్రాల నుండి స్వామి వారి మహా ప్రసాదం పీఠాధిపతి స్వామి వారికి అందించారు. ప్రముఖ క్షేత్రాలైన శ్రీరంగం, కంచి, తిరుమల తిరుపతి, షోలింగర్, తిరువల్లూరు క్షేత్రాల నుంచి వచ్చిన అర్చకులు పీఠాధిపతి వారిని సత్కరించారు.అలాగే అహోబిలం మఠం భద్రాచలం, అహోబి లం మఠం హైదరాబాద్, అహోబిలం మఠం గద్వాల్, అహోబి లం మఠం అహోబిల దేవస్థానం, నుంచి వచ్చిన అర్చకులు పీఠాధిపతి వారిని ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని 690 మందికి శ్రీ ప్రహ్లాద కైంకర్య సభ శ్రీ రంగారావు గోష్టి ఆధ్వర్యంలో అహోబిల దేవస్థానం ప్రధాన



అర్చకులు కిడాంబి వేణుగోపాల ఆచార్యులు, మణియార్ సౌమ్యానారాయణ ల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. ఏడి రవికాంత్ చౌదరి ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల కోసమే ఉచిత ఇసుక విధానం..

**గత ప్రభుత్వం జీడీపీ ప్రాజెక్టును ఎత్తు పెంచారే తప్పా..**

**పట్టణానికి ఒక చుక్క నీరు తీసుకురాలేదు**

**ఎవరైనా ప్రజల భూముల జోలికి వస్తే చర్యలు తప్పవు**

**ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టార ని ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరంవిలేకరులతోఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో సామాన్యుడికి గుప్పెడు ఇసుక అందని పరిస్థితి ఉండేదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాకకేవలం రూ.335 కే రూపాయలకే ఇసుక విధానాన్ని తీసుకురావడం ఎంత సంతోష కరమన్నారు.కేవలం రవాణాఖర్చులు మాత్రమే పెట్టుకోవాలన్నారు. ఇసుక దోపిడి విపరీతంగా చేసిన వైసిపి నాయకులు ఉచిత ఇసుక దానంపై దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. గతంలో రూ.144 కోట్లతో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జీడీపీ ( గాజులదిన్నె ప్రాజెక్ట్ ) ద్వారా పట్టణానికి 24గంటల పాటు తాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని, వైసీపీ ప్రభుత్వం కేవలం ఒక మీటర్ ఎత్తు పెంచారే తప్ప ఒక్కు చుక్క నీరు కూడా తీసుకురాలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిచేస్తున్నామని తెలిపారు. ఎమ్మిగనూరుకు మాజీ సీఎం జగన్ వచ్చినప్పుడు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి తెర్నెకల్లు బ్రిడ్జ్ నిర్మాణానికి చేపట్టాలని కోరారని, ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకుఏమాత్రం ఉపయోగపడని నిరుపయోగమైన తెర్నేకల్ వంకపై వంతెనను తెచ్చుకోవడం హాస్యాస్పదమన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా తాము దానిని తొలగించే విధానాన్ని పూనుకోకుండా యధావిదంగాఅభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.మాజీ ఎమ్మెల్యే ఎమ్మిగనూరు ప్రాంతానికి సాగు, తాగునీరు తీసుకురాలేదన్నారు. గతంలో నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి నిరుపేదలకు మిలిటరీ, మైనార్టీ, శివన్న నగర్ కాలనీల్లో ఇచ్చిన నివేశ ఇళ్ల పట్టాలు, అలాగే పట్టణంలో ఉన్న భూముల జోలికి ఎవరైనా వస్తే మాత్రం సహించేది లేదని అటువంటి వారిపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. టిడికో గృహాలు7వేలకు పైగాకట్టించామని, అందులో ఎవరైనా స్థలాలు కోల్పోయిన వారిని కూడా న్యాయం చేస్తామ న్నారు. ఈ సమావేశంలో ఆయా సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

**PASSPORT MISSING**

I,SYEDA SAHANA QUADRI, W/o SYED QUADRI PASHA, R/o H.No: 45-24-1-3, Sri Krishna Colony, Ashok Nagar, Kurnool Town& District, AP. I Lost my Original Pass Port No. B1485374 in my old building while i was constructing new building at Ashok nagar, Kurnool.

If Found any one Please call:9346834950

## బ్యాంకుల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి





ఏటిఎం వద్ద పరిశీలిస్తున్న సిఐ, ఎస్సైలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆయా బ్యాంకు యజమాన్యాలు వారి యొక్క బ్యాంకు కార్యాలయం, అందుకు సంబందించిన ఏటిఎం కేంద్రాల వద్ద సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాల ని వెల్దుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మధుసూదన్‌రావు, వెల్దుర్తి సబ్‌ఇన్స్‌పెక్టర్ సునీల్‌కుమార్‌లు సూచించారు. బుధవారం సిఐ, ఎస్సైలు మండల కేంద్రం లోని ఆయా బ్యాంకులను సందర్శించి, అక్కడ ఉన్నటువంటి సిసి కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాతబస్టాండ్ సర్కిల్, ప్రభుత్వ కార్యాలయాల దగ్గర, వ్యాపార దుకాణాలు, బంగారు షాపులు, జన సముదాయాలు, రద్దీ ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిసి కెమెరాల ద్వారా నేరాలు, ఏవైనా సంఘటనలు, దొంగతనాలు జరిగినప్పుడు నేరస్తులను, అగంతకులను గుర్తించడానికి ఎంతో వీలుగా ఉంటుందన్నారు.

## ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పద్దార్థాల రవాణాను అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ కొంతమంది డబ్బు సంపాదించాలన్న ఆశతో రాజకీయ నాయకుల అండదండలతో రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. దీంతో యువతకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి వాటి రవాణాను అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రాజీవ్, శ్రీరాములు, పెద్దయ్య, శేషన్న, నాగేశ్వరరావు, క్రిష్ణ, సురేంద్ర, చంటి, కాశీం, రాజశేఖర్, శివ, రాజేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** స్కీమ్ వర్కులసమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాలవెంకట్ కోరారు.బుధవారం స్కీం వర్కర్ల కోరికల దినం సందర్భంగా బాల వెంకట్ ఆధ్వర్యంలో మండలఅంగన్వాడి వర్కర్లు తాసిల్దార్ కార్యాలయం ముందు వారి సమస్యల మీద ధర్నా నిర్వహించి తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాల వెంకట్ మాట్లాడుతూ, స్కీం వరకు సమస్యలు పరిష్కరించాలని గత వైయస్సార్ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేక రూపాల్లో పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు ఈరోజు ప్రభుత్వమే కాంట్రాక్ట్ బేసిక్ ఔట్సోర్సింగ్ టైం కార్యకర్తలుగా పని చేసినటువంటి వర్కర్లందరూ ఈరోజు చేస్తున్నటువంటి కార్మికులకు పెరిగిన ధరలు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని గత వైసిపి ప్రభుత్వం లో అనేక రూపాల్లో కనీస వేతనం అమలు చేయాలని అదేవిధంగా స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని స్కీమ్ వర్కులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడి సెంటర్లో మౌలిక వసతులు కల్పించాలని ఆశ వర్కర్లకు సబ్ సెంటర్లో మౌలిక వసతులు కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందరికీ 5 లక్షలు ప్రకటించాలని స్కీం వర్కర్లు అందరికీ వాళ్ళ ఆఖరినిల జీవితంలో నెల నెల జీతం రిటైర్మెంట్ సందర్భంగా పెన్షన్ ఇవ్వాలని రాజకీయ వేధింపులు మానుకోవాలని వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు కు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు నాగమణి సంజమ్మ పద్మ పద్మావతి రజిని, తదితర స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

సూర్య



# హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్

నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ : హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులను గన్నవరం ఎయిర్‌పోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రోజు హజ్ యాత్రను ముగించుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రి ఫరూక్ ఘనంగా వారికి స్వాగతం పలికారు. అనంతరం హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. వారికి మా హజ్ యాత్రికుల కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్షవర్ధన్ ఐఏఎస్, హజ్ కమిటి సిఈవో అబ్దుల్ ఖాదర్, టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ఫతుల్లా, ముస్లిం మత పెద్దలు, మౌలానా హుసేన్, ముఫ్తి ఫారూక్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఫి పాల్గొన్నారు.



హజ్‌యాత్రికులకు స్వాగతం పలుకుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

# హలో కేఎంసీకి విశేష స్పందన

కర్నూలు నగరం, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ వినూత్నంగా శ్రీకారం చుట్టిన హలో కేఎంసీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నట్లు నగర పాలక కార్యాలయ మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. బుధవారం ఆయన ఫిర్యాదుల విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మేనేజర్ మాట్లాడుతూ ఫిర్యాదుల విభాగం పట్ల కమిషనర్ భార్గవతేజ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఆయన ఆదేశాల మేరకు ఫిర్యాదుల విభాగాన్ని పరిశీలించినట్లు తెలిపారు. సోమవారం నుంచి దాదాపు 180కిపైగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వాటన్నింటిని రిజిస్టర్ నమోదు చేసుకొని సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందన్నారు. హెల్ప్‌లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, ఇప్పటికే అన్ని విభాగాల అధికారులకు కమిషనర్ ఆదేశించారని తెలిపారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే 7422992299 నెంబరును సంప్రదించాలని ఆయన తెలిపారు.



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

# జిల్లాలో నెలకొన్న సమస్యలు సీఎం దృష్టికి

– సీఎంకు విన్నవించిన జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి
– సానుకూలంగా స్పందించిన సీఎం



సీఎం చంద్రబాబునాయుడితో తిక్కారెడ్డి, చెన్నబసప్ప

కౌతాళం, మేజర్‌న్యూస్: కర్నూలు జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఉపాధ్యక్షులు చెన్నబసప్ప సీఎం చంద్రబాబునాయుడును కోరారు. ఈ మేరకు బుధవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో వారు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో నెలకొన్న సమస్యలను వివరించారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతం నుంచి వలసలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, వలసలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లాలో తాగునీటి సమస్యను, సాగునీటి సమస్యలు ఉన్నాయని, శాశ్వతంగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో టీడీపీ పార్టీ గెలుపుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తల గురించి, సంస్థాగత విషయాలపై సీఎంతో చర్చించారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తిక్కారెడ్డి తెలిపారు.

మైనింగ్ ప్రాంతాన్ని

# జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి పరిశీలన



మైన్స్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి, తహశీల్దార్

ఆదోని, మేజర్‌న్యూస్ : ఆదోని మండల పరిధిలోని మైనింగ్ ప్రాంతాన్ని జిల్లా మైన్స్ అండ్‌జియాలజీ అధికారి, తహశీల్దార్ హసిపా సుల్తానా పరిశీలించారు. బుధవారం ఆదోని మండల పరిధిలోని మండిగిరి గ్రామంలో సర్వే నెం.586లో 2.50 ఎకరాల విస్తీర్ణం ఉన్నస్థలానికి గ్రావెల్ అవసరం ఉండగా, వాటి కొరకు ఎంసిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ పార్టనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి,తహశీల్దార్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అనంతరం తనిఖీ చేసిన నివేదికలను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే రమణ, వీఆర్ఓ రాజశేఖర్ గౌడ్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా నుండి మా పొలాన్ని కాపాడండి

బనగానపల్లె, మేజర్‌న్యూస్ : కబ్జా నుండి మా పొలాన్ని కాపాడి తమకు ఇప్పించాలని బనగానపల్లె పట్టణానికి చెందిన మహమ్మద్ గౌస్, మైమూన్ దంపతులు కోరారు. గురువారంనాడు వారు పాత్రికేయులతో మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం కాపులపల్లె గ్రామ పరిధిలో 1975 నుండి సర్వే నెం. 187/1నందు తమ తండ్రి ఫక్రుద్దీన్ పేరిట 5.90ఎకరాలు ఉండేదని అందులో నీలి పుల్లయ్య అనే వ్యక్తికి 2.50ఎకరాలు అమ్మడం జరిగిందన్నారు. తమ సొంత ఊరు కాపులపల్లె అని 30సంవత్సరాల క్రితం బతుకు దెరువు కోసం బనగానపల్లెకు వలస రావడం జరిగిందన్నారు. అయితే కాపులపల్లె గ్రామానికి చెందిన నజీర్ అనే వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి 2.40 ఎకరాలను కబ్జా చేశాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మా పొలాన్ని ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని కబ్జాకు గురైన తమ పొలాన్ని కాపాడాలని ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆ పొలాన్ని తమకు ఇప్పించాలని మహమ్మద్ గౌస్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



వొరిజినల్ డాక్యుమెంట్స్‌ను చూపిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

ఆలూరు అభివృద్ధికి సహకరించాలని

# కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే విరుపాక్షి



జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను కలిసిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

ఆలూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం అయిన ఆలూరు అభివృద్ధి కి సహకరించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కోరారు.బుధవారం కర్నూల్ లో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.ఉమ్మడి కర్నూల్ జిల్లాలో విధ్యనభ్యశించిన జిల్లా కలెక్టర్ కు ఆలూరు నియోజకవర్గంలోని సమస్యలపై పూర్తిగా అవగాహన ఉంటుందని వెనుకబడిన నియోజకవర్గంగా ఆలూరు గుర్తింపు పొందిందని గత పాలకులు కేవలం వారి జేబులు నింపుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని ఇప్పటికీ చాలా గ్రామాలకు రోడ్లు లేవన్నారు.కావున నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన తాగునీరు,రోడ్లు సమస్యలను పరిష్కారం చేయాలని అలాగే ఆలూరు అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని కోరారు.

# ఖైదీల్లో సత్ప్రవర్తన పెంపొందించాలి

– కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్: జైలు జీవితం గడుపుతున్న ఖైదీల్లో మానసిక ఆందోళను దూరం చేసి, వారిలో సత్ప్రవర్తన పెంపొందించేందుకు వీలుగా జైలు అధికారులు కృషి చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. బుధవారం జిల్లా జైలును ఆయన సందర్శించారు. జైలులో కల్పిస్తున్న భోజనం, ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏయే కేసుల్లో జైలుకు వచ్చారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ జైలు నిబంధనలకు అనుగుణంగా ఖైదీలకు అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఖైదీల్లో మార్పు వచ్చేందుకు జైలు వాతావరణం దోహదపడేలా చూడాలన్నారు. ఆయన వెంట జైలు సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, జైలర్ ఎరికినాయుడు, డిప్యూటీ జైలర్ నాగరాజు ఉన్నారు.



జైలును సందర్శిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

ప్రభుత్వ వైద్యశాలలో...

# బెదిరింపుల పర్వం

★ దిక్కుతోచని స్థితిలో వైద్యులు, కిందిస్థాయి సిబ్బంది
★ ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్‌దే హల్‌చల్
★ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాం.. సూపరిండెంట్ డాక్టర్ మైత్రి

ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులతో పాటు సిబ్బందికి బెదిరింపులు, వేదింపుల తప్పడంలేదని ఓ అంబులెన్స్ డ్రైవర్ తన పనులు చక్కబుట్టుకునేందుకు తానొక ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నా .. మీరు నేను చెపినట్టు వినకపోతే కబడ్దార్ అంటూ నిత్యం ఏదోలా ఇక్కడి సిబ్బందిని ఇబ్బందులు పెడుతున్నట్లు ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ మైత్రి పేర్కొన్నారు. బుదవారం పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంతో అసభ్యంగాతీ ప్రవర్తన చేస్తున్న శివకుమార్ అనేవ్యక్తిపై చర్యలు తీసుకోవాని ఓ వైద్యురాలు పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలిపారు.ఈ పిర్యాదు మేరకు పోలీస్ అధికారులు శివకుమార్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకుని వైద్యశాల సిబ్బంది పడుతున్న ఇబ్బందులు తీర్చాలన్నారు. ఇక్కడ ఉన్న 18 మంది వైద్యులతో ప్రజలకు ఆరోగ్యపరమైన వైద్యం అందిస్తున్నాం అన్నారు. అయినా కూడా రాత్రి వేళల్లోకూడా సదరు వ్యక్తి అంబులెన్స్ పెట్టుకుని ఇక్కడ ప్రతి ఒక్కరిని వేదించడం పనిగా పెట్టుకున్నారని ఆమె ఆవేదన చెందారు. ఇదిలా ఉండగా వైద్యశాలలో దాదాపు 5 మంది సిబ్బంది కూడా శివకుమార్ అనే వ్యక్తితో చాలా ఆందోళన చెందుతున్నట్లు విలేఖర్ల ముందు వాపో య్యారు. విలేకరి అంటూ ఓ అంబులెన్స్ నిర్వాహకుడు చేస్తున్న పరిణామాలతో ప్రజలకు కూడా అగచాట్లు తప్పడం లేదంటూ వాపోయ్యారు. మహిళలకు చికిత్స చేస్తున్నా కూడా సదరు వ్యక్తి ఇక్కడి వైద్యులకు ఆటంకాలు కలిగించడం పరపాటిగా మార్చుకున్నారని వివరించారు. అడగరాని ప్రశ్నలతో కూడిన సమాచార చట్టం ఉపయోగించి బ్లాక్‌మెయిల్ కు పాల్పడుతున్నారని ప్రధానంగా ఆరోపించారు.,ఈ సమావేశంలో వైద్య బృందం డాక్టర్ బాలాజీ, చిరంజీవి మనోహర్, మల్లికార్జున, రవికుమార్, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న సూపరిండెంట్